

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## కాకాణిని కలిసిన సింగర్ రాహుల్



నెల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త : మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారిని నెల్లూరులోని నివాసంలో కలిసిన ప్రముఖ సింగర్ రాహుల్ దంపతులకు స్వాగతం పలికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన కాకాణి

## ముత్తుకూరులో సంక్రాంతి శోభ

- ఈపూరు విరూపాక్ష స్వామిని దర్శించిన మంత్రి పొంగూరు నారాయణ
- మంత్రి నారాయణ కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికిన ఆలయాధికారులు
- ఎమ్మెల్యే సోమిరెడ్డి కోరికపై మంత్రి నారాయణ పిల్లల తరపున 25 లక్షల విరాళం
- టిటిడి నిధులతో పున: వైభవం
- ఆలయ అభివృద్ధికి అదనంగా 45 లక్షల కేటాయింపు
- 72 ఏళ్ల కుటుంబ సంప్రదాయం ఈపూరు విరూపాక్ష ఆలయంతో మంత్రి నారాయణకి ప్రత్యేక స్థానం



**ముత్తుకూరు, జనవరి 14, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం ఈపూరు గ్రామంలో వెలిసిన శ్రీ విరూపాక్ష స్వామినీ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మంత్రి నారాయణ కు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 72 ఏళ్లుగా విరూపాక్ష స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని మంత్రి నారాయణ చెప్పారు. ఆర్థికంగా చిదిగిపోయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి మంత్రి నారాయణ ఆకాంక్షించారు. ఆలయ పునః నిర్మాణం కోసం మా కుటుంబ సభ్యులు 25 లక్షలు ఇవ్వడం జరిగిందినీ, అలాగే దేవాదాయ శాఖ ద్వారా 45 లక్షలతో ఆలయ పున: నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ నిధులతో ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చి, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేసారు. సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు దేవాలయాన్ని పున: నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. అందరి సహకారంతో దేవాలయ పనులను చేపడుతామని ఆయన అన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు మునుకూరు మురళీధర్ రెడ్డి, మారం విక్రమ్ రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, పేర్నేటి రామ్మోహన్ రెడ్డి, కృష్ణాపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు పెన్నానది ఒడ్డున గొబ్బెమ్మల పండుగకు పటిష్ట ఏర్పాట్లు

- మంత్రి నారాయణ



**నెల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు జిల్లాలో పవిత్రమైన పెన్నానది తీరంలో ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే గొబ్బమ్మల పండుగ ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ బుధవారం అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన భద్రత, వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గొబ్బెమ్మల పండుగకు సుమారు 15 వేల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్పొరేషన్, పోలీసు, ఫైర్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటి, టూరిజం దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. భక్తుల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహారించాలని మంత్రి స్పష్టం చేశారు. నీటి అంచున పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గొబ్బెమ్మల పండుగ నిర్వహించే ఏటి ప్రాంతంలో స్వయంగా మనిషిని దింపి నీటి లోతును పరిశీలించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రద్దీకి అనుగుణంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని మౌలిక వసతులను కల్పించాలని భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. పెన్నా నదీ ఒడ్డున ప్రతి ఏటా గొబ్బమ్మ పండుగ నిర్వహించడం మన ఆనవాయితీ అని, ఈ పండుగకు 15 వేల మందికి పైగా భక్తులు తలరి వస్తారని అంచనా. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు, జాగ్రత్తలు, భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహించాం. ఏటీలో నీటి సదుపాయం ఉన్నందున ఈసారి ఒక పక్కే గొబ్బమ్మల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆర్డీవో అనూష, డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి, 52వ డివిజన్ కార్పొరేటర్ అస్మా మైనుద్దిన్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిపాళెం అభివృద్ధికి ఏఎంఆర్ భరోసా





**తోటపల్లి గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త** మండలంలోని పాపిరెడ్డిపాళెం గ్రామంలో ఏఎంఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆల్తూరు మహేష్ రెడ్డి, గిరీష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా వారి తండ్రి స్వర్గీయ ఆల్తూరి ఆదినారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. గ్రామ సెంటర్‌లో నిర్మించిన బస్ షెల్టర్‌తో పాటు తోటపల్లి గూడూరు లింక్ రోడ్డులో ఏర్పాటు చేసిన వీధిలైట్లు, ఐ లవ్ పాపిరెడ్డిపాళెం నేమ్ బోర్డును ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డిపాళెంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఆయన, సొంత నిధులతో స్వగ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ఏఎంఆర్ సోదరులను అభినందించారు. అలాగే ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాన్ని కూడా త్వరలో నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మ సురేంద్ర, మండల అధ్యక్షులు పూర్ణతం రఘుబాబు.మండల ప్రధాన కార్యదర్శి మన్యం జితేంద్ర గౌడ్. స్థానిక సర్పంచ్ కదురు సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత అభయాంజనేయ స్వామి పమిడిపాడు బాపట్ల ఎడ్ల జట్టు







**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డు అరవింద రైసుమిల్లు ప్రాంతంలో బుధవారం భోగి పర్వదినం సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎడ్ల పోటీల్లో అభయాంజనేయ స్వామి పమిడిపాడు ప్రకాశం ఎడ్ల జట్టు ప్రధమ బహుమతిని కైవసం చేసుకొంది. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు ప్రముఖ పారిశ్రామికవేత్త , ఏసీసీ కన్వెన్షన్ అధినేత అనపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రైతు సమన్వయ కమిటీ సంఘం సభ్యులు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి , సుబ్బయ్య, ఎం.వై. మదన్‌రెడ్డి, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

**విజేతలు వీరే...**

ప్రకాశం జిల్లా పమిడిపాడుకు చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి ఎడ్ల జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకొంది. ఈ బహుమతిని అనపల్లి అశోక్‌రెడ్డి ధర్మపత్ని అనపల్లి సులోచనమ్మ జ్ఞాపకార్థం వారిచే రూ40,000, వెండి కప్పును అందచేశారు. అదే విధంగా రెండో బహుమతి సాధించిన గంగపట్నంకు చెందిన చాముండేశ్వరి సీ ఫుడ్స్ ఎడ్ల జట్టు దండి వీరరాఘవయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సుబ్బమ్మ, కుమారులు రూ.25,000లు అందచేశారు. దివంగత పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతి నాగార్జున, కుటుంబ సభ్యులు నిఖిల్‌లు వెండి కప్పును అందజేశారు. తృతీయ బహుమతి సాధించిన బాపట్ల జిల్లా పమిడిపాడుకు చెందిన నలబోతు సాయిహర్ష ఎడ్ల జట్టు సాధించారు. ఈ జట్టుకు రూ.20 వేలను దివంగత గాదిరాజు ప్రభాకర్‌రావు, కుమారుడు సురేష్‌బాబు జ్ఞాపకార్థం వారి



తమ్ముడు గాదిరాజు భాస్కర్‌రావు తనయుడు జీవన్‌కృష్ణ అందచేయగా, వెండి కప్పును దివంగత పొబ్బారెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డిలు అందచేశారు. నాల్గవ బహుమతి యల్లాయపాలెం గ్రామానికి చెందిన అత్తిరాజు లాస్య ఎడ్ల జట్టుకు రూ.15,000లను ఇంతా కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు ఇంతా శ్రీకాంత్‌రెడ్డి, మల్లారెడ్డిలు అందచేయగా.. వెండి కప్పును దివంగత సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణచైతన్య తరపున వేముల వెంకటేశ్వర్లు, నిఖిల్‌లు అందజేశారు. ఐదవ బహుమతిని గంగవరం గ్రామానికి చెందిన తలారి శ్రీలక్ష్మి ఎడ్లజట్టు కైవసం చేసుకుంది. రూ.10,000లను దివంగత గడ్డం చిన్న వెంగల్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు వేణుచే పంపిణీ చేశారు. వెండి కప్పును దివంగత కైలాసం పద్మావతమ్మ జ్ఞాపకార్థం భర్త గోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ సన్నపురెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, తాడిపర్తి విజయ్‌కుమార్‌రెడ్డి, కోవూరు ఎస్సై ముత్యాలరావు, తదితరులు ఉన్నారు.

## పశువైద్యాధికారి సేవలకు అరుదైన గుర్తింపు

- రాష్ట్రస్థాయి పోటీల్లో గెలిచిన బహుమతిని డాక్టర్‌కు అంకితం చేసిన రైతు



**ఇందుకూరుపేట, జనవరి 14, ప్రభాతవార్త** వృత్తి పట్ల అంకితభావం, మూగజీవాల పట్ల మమకారం ఉంటే అది కేవలం సేవే కాదు, రైతు హృదయాల్లో చెరగని ముద్ర వేస్తుందని జగదేవి పేట పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగేంద్ర నిరూపించారు. గత ఐదేళ్లుగా జగదేవిపేట పశువైద్యశాలలో సేవలందిస్తున్న ఆయనకు రైతు రూపంలో ఒక అరుదైన గౌరవం దక్కింది.

**పోటీల్లో ద్వితీయ స్థానంః**

కోవూరులో బుధవారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల బండి పోటీలలో గంగపట్నం గ్రామానికి చెందిన రైతు పంబాల జనార్ధన్‌రెడ్డికి చెందిన ఎద్దులు పాల్గొన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది మేలు రకం గిత్తలు తలపడిన ఈ పోటీలో, జనార్ధన్‌రెడ్డి ఎద్దులు తమ సత్తా చాటి రెండో స్థానాన్ని(ద్వితీయ స్థానం) కైవసం చేసుకున్నాయి.

**వైద్యుడిపై కృతజ్ఞతాభావంః**

ఈ గెలుపు తన ఒక్కడిదే కాదని, తన పశువులను కన్న బిడ్డల్లా చూసుకుంటూ.. గత ఐదు సంవత్సరాలుగా వాటి ఆరోగ్య సంరక్షణలో నిరంతరం సహకరిస్తున్న డాక్టర్ జి.నాగేంద్రదని జనార్ధన్‌రెడ్డి కొనియాడారు. డాక్టర్ నాగేంద్ర అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా పోటీలో గెలుచుకున్న బహుమతిని ఆయనకే అంకితం ఇస్తున్నట్లు జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. మొండి వ్యాధుల నుండి పశువులను కాపాడడమే కాకుండా, పశు పోషణలో రైతులకు ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తున్న డాక్టర్ నాగేంద్రపై స్థానిక రైతులు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. ఒక ప్రభుత్వ అధికారికి రైతు తన విజయాన్ని అంకితం చేయడం చర్చనీయాంశంగా మారింది.

## రైతు ద్రోహి చంద్రబాబు కాకాణి




రాయలసీమ లిఫ్ట ఇరిగేషన్ పూర్తి చేయాల్సిందేపట్టించుకోకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తాం ప్రభుత్వం దిగివచ్చేదాకా ఊరుకునేది లేదుతీవ్రంగా హెచ్చరించిన నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డినెల్లూరు లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిప్రాజెక్టు ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పిస్తాంసాగునీటి రంగ నిపుణులతో కలిసి మేలును వివరిస్తాంప్రాజెక్టును పునః ప్రారంభించేదాకా చంద్రబాబుపై ఒత్తిడి తెస్తాంరేవంత్ రెడ్డితో రహస్య ఒప్పందాన్ని రద్దు చేసుకునేదాకా పోరాడతాం: కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టీకరణ ప్రాజెక్టు నిలిపివేయడంపై నెల్లూరులో తీవ్ర వ్యతిరేకత అందుకే సోమశిల విజిట్‌కి టీడీపీ పిలుపునిచ్చినా రైతులు వెళ్లలేదు నెల్లూరు జిల్లా సాగునీటి రంగానికి చంద్రబాబు చేసిందేమీ లేదుగతంలో వైయస్సార్, నేడు వైయస్ జగన్ ల వల్లే రైతులకు మేలు: స్పష్టం చేసిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిరాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సంజీవని లాంటి రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో తిరిగి ప్రారంభించాల్సిందేనని, ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా రేవంత్ రెడ్డితో చేసుకున్న రహస్య ఒప్పందాన్ని సీఎం చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందేనని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ లిఫ్టును ఆపడంపై నెల్లూరు జిల్లాలో ఇప్పటికే చంద్రబాబుపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, అందుకే సోమశిల కండలేరు విజిట్‌కి టీడీపీ పిలుపునిచ్చినా వారి వెంట వెళ్లడానికి రైతులు నిరాకరించారని చెప్పారు. చంద్రబాబు తక్షణం రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించకపోతే సాగునీటి రంగ నిపుణులు, రైతులతో కలిసి వైయస్సార్సీపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టే ఏ ప్రయత్నాన్ని వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదని చెప్పారూ

## గ్యాస్ సిలిండర్ పేలి ఎనిమిది ఇళ్లులు పూర్తిగా దగ్ధం

- గిరిజనులకు తప్పిన ప్రాణాపాయం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్ సుభద్ర





**సైదాపురం, జనవరి 14, ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు అధికంగా వ్యాపించి పూర్తిగా ఎనిమిది ఇళ్లులు దగ్ధమైన సంఘటన ఊటుకూరు గ్రామ సమీపంలోని మిక్స్‌డ్ కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. దీంతో ప్రమాదాన్ని గమనించిన గిరిజనులు ఇళ్లల్లో నుంచి భయంతో రోడ్లమీదకి పరిగెత్తడంతో ప్రాణాపాయం లేకుండా బయట పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అలాగే తహసీల్దార్ ఎం.సుభద్ర, రెవెన్యూ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుభద్ర మాట్లాడుతూ మిక్స్‌డ్ కాలనీలో నక్క ఏడుకొండలు, బుజ్జమ్మ దంపతులు నివాసముంటున్న ఇంట్లో సుమారు 11గంటల ప్రాంతాల్లో ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు అధికంగా వ్యాపించి పక్కన ఉన్న ఏడు ఇళ్లల్లో మంటలు చేలరేగడంతో పూర్తిగా దగ్ధమవడం జరిగిందని ఆమె తెలిపారు. దీంతో ఇళ్ళల్లో ఉండే వారు రోడ్లమీదకి పరిగెత్తడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఆమె అన్నారు. ఈ ప్రమాదంలో ఐదు రేకుల ఇళ్లు, మూడు పూరిగుడిసెలు పూర్తిగా కాలిపోవడంతో ఆస్తినష్టం సుమారు రూ.30నుంచి రూ.40వేల మధ్యలో ఉంటుందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇళ్లలు కోల్పోయిన వారిని సుమారు 30మంది గిరిజనులను స్థానిక ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి అక్కడికి తరలించడం జరిగిందని, ప్రతి కుటుంబానికి పది కేజీలు బియ్యం, చాపలు, దుప్పట్లు ఇవ్వడం జరిగిందని, అదే విధంగా భోజన సదుపాయం ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో కట్టుబట్టలు తప్ప సర్వం కోల్పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని గిరిజన కుటుంబాలు విన్నవించారు.

## కన్నుల పండుగా గోదాదేవి కళ్యాణం



**కోవూరు జనవరి 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో పుష్యమాస శుద్ధ పౌర్ణమి బుధవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో శ్రీ గోదాదేవి కళ్యాణ కార్యక్రమాన్ని రుత్వికులు శ్రీకాంత్‌సా ్వమి, నాగారాజ స్వామి ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు గోదాదేవి కళ్యాణ విశిష్టను నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని కనులారాగాంచినా.. చెవులారా విన్నా ఇహలోక్త ముక్తి ప్రాప్తి కలుగుతుందని రుత్వికులు వివరించారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్మాణ ధర్మకర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ మాడిశెట్టి వెంకట్రావు, జయంతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు.



## గోదాదేవికి ప్రత్యేక పూజలు



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త** గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం ముగింపు సందర్భంగా గోదాదేవి కీ ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేసి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణ చేస్తూ కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం చైర్మన్ కంటి రామ్మోహన్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎడ్ల పోటీలకు హాజరైన నెల్లూరు ఇన్‌చార్జి మేయర్



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :**కోవూరులోని కొత్తూరు రోడ్డులో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పందెం పోటీలకు బుధవారం నెల్లూరు కార్పొరేషన్ ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ హాజరై రైతు సమన్వయకమిటీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించిన వారిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం ఆయనను శాలువా, పూలమొక్కతో రైతు సమన్వయ కమిటీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ సభ్యులు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి , సుబ్బయ్య, శ్రావణ్‌రెడ్డి, ఎం. సుధాకర్, వై. రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వై. మదన్‌రెడ్డి, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు స్వాగతం పలికిన దువ్వూరు నిరంజన్ రెడ్డి



**ముత్తుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** శ్రీ వీరూపాక్ష స్వామి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే ప్రత్యేక పూజలకు విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు, ఆలయ వంశపార్య కుటుంబ సభ్యుల్లో ఒక్కరైన దువ్వూరు నిరంజన్ రెడ్డి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలతో మంత్రి పొంగూరు నారాయణతో చర్చించారు.

## పంటపాలెం శివాలయం అభివృద్ధికి సహకరించండి

**– కృష్ణాపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లెం రెడ్డి రామ్మోహన్ రెడ్డి మంత్రికి వినతి**



**ముత్తుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** మండలంలోని పంటపాలెం పంచాయితీ శివాలయం నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కృష్ణాపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లెం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పల్లెం రెడ్డి శ్రీధర్ రెడ్డిలు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను కోరి వినతిపత్రం సమర్పించారు. అనంతరం శివాలయం నిర్మాణ పనులు జరుగుతున్నాయని శివాలయాన్ని సందర్శించి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వెంటనే మంత్రి పొంగూరు నారాయణ స్పందించి శివాలయ నిర్మాణ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట శేఖర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, పంట పాలెం గ్రామస్తులు ఉన్నారు.

## గిరిజనులంటే సోమిరెడ్డికి అమితమైన ప్రేమ

**– టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్**



**ముత్తుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** గిరిజనులంటే సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి అమితమైన ప్రేమ అని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ముత్తుకూరు మండలంలోని నారికేళ్ళపల్లి పంచాయితీలోని గాజులవాగు గిరిజన కాలనీ, సుబ్బారెడ్డిపాలెం గిరిజన కాలనీ వాసులకు టిడిపి సీనియర్ నాయకులు పబ్బారెడ్డి రామచంద్రారెడ్డి దాతృత్వంతో స్థానిక టిడిపి నాయకులు కలిసి 200 మందికి చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజనుల కోసం నిరంతరం తపిస్తున్నారన్నారు. గిరిజనులు బాగుంటే అందరూ బాగుంటామని అనే నినాదంతో నాయకులు, కార్యకర్తలు కూడా మండలంలోని గిరిజనులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేట శేఖర్, అర్థగిరి సురేష్, తాండ్రా అంజయ్య, రాగాల మహేంద్ర, ఆలపాక బాలా కుమార్, నెట్రంపాక శివ, తిన్నెలపూడి వెంకయ్య, తిన్నెలపూడి మస్తానయ్య, రాగాల మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగిన గిరిజన మహిళ చికిత్స పొందుతూ మృతి

**దగదర్తి, జనవరి 14, ప్రభాతవార్త :** గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఓ మహిళ నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అల్లూరు మండలం సింగపేట పంచాయతీ మూర్తిరాజు సంఘంకి చెందిన పొట్లూరి భవాని, నాగరాజులు దగదర్తి మండలం అనంతవరం గ్రామంలోని గోగుల కొండయ్యకు చెందిన మామిడి తోటలో వ్యవసాయ పనులకు, కాపలాగా గత కొంత కాలంగా తన ముగ్గురు పిల్లలతో తోటలోనే నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 1న తన భర్తతో గొడవ పడి భవాని(31) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అప్పటి నుండి నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భవాని మంగళవారం మృతి చెందింది. భర్తతో జరిగిన వివాదం కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మృతి చెందిన భవానికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. ఆమె ఆత్మహత్యకు గల కారణాలపై బంధువులు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తపరిచినట్లు సమాచారం. భర్తతో జరిగిన గొడవలు కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందని ఇతర కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జంపాని కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## మోడిగుంట సర్పంచ్ అకాల మృతి



**కోవూరు జనవరి 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడెగుంట గ్రామ సర్పంచిగా ఉన్న కోడూరు వెంకటరమణారెడ్డి85. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నోసార్లు మోడీగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆయన ఆకస్మిక మృతి పార్టీకి కూడా తీరని లోటేనని మాజీ మంత్రి రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు సానుభూతి తెలియజేసిన వారిలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శివుని నరసింహులు రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్ రెడ్డి లు ఉన్నారు.

## వైభవంగా ఉత్సవాలు ప్రారంభం



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పుష్యమాస పౌర్ణమి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## కుల్లూరుకు మాదాసు కుటుంబం సేవలు అభినందనీయం



**కలువాయి జనవరి 14 ప్రబాతవార్త :** కుల్లూరుకి మాజీ శాసన మంలి సభ్యులు మాదాసు గంగాధరం గ్రామ దత్తత స్వీకరణి నళినమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని జమిన్ రైతు ఎడిటర్ డోలేంద్ర ప్రసాద్ దంపతులు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గత మూడు రోజుల నుండి కుల్లూరు పంచాయితీలోని రాజుపాళెం వెంకటరెడ్డిపల్లి కుల్లూరులో నిర్వహిస్తున్న రంగవల్లుల పోటీలలో వందలాది మంది మహిళలు పాల్గోనగా గెలుపొంది న వారికి బహుమతులతో పాటు పాల్గోన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతులను మాదాసు దంపతులు అందజేశారు. ఈ సందర్బంగా బుధవారం కుల్లూరులో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాంతి సంబరాలలో ముఖ్య అతిధిగా డోలేంద్రప్రసాద్ దంపతులు పాల్గోని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా డోలేంద్ర ప్రసాద్ మాట్లాడుతు మాసోదరి నళినమ్మ ఈ గ్రామ ప్రజలకు చేస్తున్న సేవలు చూస్తేంటు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ ప్రజలు మాదాసు దంపతుల పట్ల చూపిస్తున్న ప్రేమా నురాగాలను చూస్తుంటే మనసు పరవశిస్తుందని ఆయన ప్రశంసించారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని పలువురు ముందుకు రావాలని గ్రామాలను అభివృద్ది చేయాలని ఆయన కాంక్షించారు. ఈ కార్యక్రమం మాదాసు శివాలి ఆద్వర్యంలో నిర్వహించగా మాదాసు యజ్ఞపవన్ అపర్ణ దంపతులు గ్రామస్తులు చిన్నారులు పాల్గోన్నారు.

## గూడూరులో ఘనంగా భోగి పండుగ



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త :** గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో తెల్లవారు జామునే చలి మంటలు వేసి ఘనంగా బోగీ పండుగను జరుపుకున్నారు. ప్రజలు చెడును దహనం చేసి మంచికి స్వాగతం పలికారు. చిన్న పిల్లలకు బోగీ పండ్లుతో స్నానాలు చేయించారు. అనంతరం నూతన బట్టలు ధరించి ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌చే పారిశుద్ధకార్మికులకు, 108 సిబ్బందికి బట్టలు పంపిణీ



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు సానిటరీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి రామానాయుడు తెలియజేశారు. ట్రస్ట్ తరఫున బుధవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల పారిశుధ్య కార్మికులకు, 108 సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజనేని వెంకటేశ్వర్లు నాయుడు, డాక్టర్ ఆల్నల్, బాబు, చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 16న డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**ఆత్మకూరు, జనవరి14, ప్రభాతవార్త:** డివైఎఫ్ఐ ఆధ్వర్య ంలో కనుమ పండుగ సందర్భంగా ఈనెల 16న ఆటల పోటీలను ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 11గంటలకు ఆటల పోటీలు నిర్వ హిస్తామని ఆత్మకూరు డివైఎఫ్ కమిటీ బుధవారం తెలిపి ంది. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మకూరు డివైఎఫ్ఐ కమిటీ గత 40 సంవత్సరాల నుండి సంక్రాంతి ఆటలపోటీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ,యువత సంక్రాంతి పండుగ సందర్భంగా దుర అలవాట్లకు దూరంగా , మంచి సంప్రదాయాలను అనుసరించే విధంగా భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య ఈ ఆటల పోటీలను నిర్వహిస్తుందని, క్రికెట్ , కబడ్డీ, వాలీబాల్, బాల్‌బ్యాడ్మెంటన్, షటిల్ తదఇతర ఆటల పోటీలను డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నామన్నారు. 2026 సంక్రాంతి సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు రామ్‌గోపాల్ హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ ఆత్మకూరు పట్టణ కమిటీ పాల్గొన్నారు.

## అభివృద్దిలో ఇంకా పట్టుదొరకని పల్లెలు

**ఉదయగిరి, జనవరి 14, ప్రభాతవార్త :** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు గాంధీజీ ప్రవచించిన ఈ వాక్యం దేశ రాజకీయాలను ప్రభుత్వాల విధానపర నిర్ణయాలను ఇప్పటికే ప్రభావం చేస్తూనే ఉంది. ఈ వాక్యంలో ఆత్మ ఉంది కనుక గ్రామాలే దేశానికి జీవనాధారం అని పల్లెల ఆత్మ స్వరూపాన్ని ఆయన దర్శించగలిగారు. కనుకనే ఆయన మహాత్ముడు అయ్యారు. ఆయనలా భారతదేశ ఆత్మలైన గ్రామాలను మన నాయకలు, ప్రభుత్వాలు ధరించలేకపోయారు కాబట్టే స్వాతంత్ర్యం వచ్చి 79వ సంవత్సరం నడుస్తున్నా మెజార్టీ గ్రామాలు అభివృద్ధి చెందక ఇప్పటికి పలు సమస్యలతో సతమతమవుతూనే ఉన్నాయి. 74,74వ రాజ్యాంగ సవరణలు గ్రామాల రూపు రేఖలను, వాటి స్వరూప సుభావాలనే మార్చేస్తాయనుకున్నారు. ప్రజలు, సామాజిక వేత్తలు, పాలనా వికేంద్రీకరణతో రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి 29 విధులను పంచాయతీలకు అప్పగించినా చిత్తశుద్దిలేని ప్రభుత్వాలతో యధారాజా తధాపల్లె చందంగానే గ్రామాభివృద్ధి ఏడుస్తోంది. రాజ్యాంగ సవరణ వల్ల పల్లె ప్రజాస్వామ్యం బలపడింది. కానీ గ్రామాల అభివృద్ధికి ఆలంబన దొరకలేదు. ప్రథమ పౌరులకు చెక్ పవర్ ఇచ్చినా అధికారుల బదలాయింపు కాగితాలకే పరిమితం చేశారు. రేషన్ సిస్టం లా కేంద్ర ఆర్థిక సంఘం నిధులు వస్తున్నా వాటిని అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వాల దయా దక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఉదయగిరి లాంటి మెట్ట ప్రాంత గ్రామ పంచాయతీలకు ఆదాయ మార్గాలు పరిమితం ఉండడం వలన వాటి అభివృద్ధికి అంతరాలు ఏర్పడుతున్నాయి. దాదాపుగా నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో పలు సమస్యలు దీర్ఘకాలంగా పేరుకుపోయి ఉన్నాయి. ఇంకా మౌలిక సదుపాయాలకు నోచుకోని పల్లెలు ఉన్నాయంటే సిగ్గుపడాల్సిన విషయం. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఎంత అధ్వాన్నంగా ఉందో నాయకులు, ఉన్నతాధికారులు ఒక్కసారి పల్లెల్లో పర్యటిస్తే తెలుస్తుంది. అందుకే నెలకు, సంవత్సరానికొకసారి స్వచ్ఛతా కార్యక్రమాలను ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుకునే దౌర్భాగ్యం ప్రస్తుతం ఉంది. సురక్షిత తాగునీరు ఇంకో పాతిక సంవత్సరాల కైనా అందుబాటులోకి వస్తుందా అనేది ఇక్కడ ప్రజల సందేహం. పల్లెల్లో రోగాలు నొప్పులు వస్తే మంచి వైద్యం అనేది దైవాదీనంగానే ఉంది. గ్రామాలలో ప్రాధమిక విద్యకు సంబంధించి రోజుకో ప్రయోగంతో పిల్లలే కాదు ఉపాధ్యాయులే అయోమయానికి గురవుతున్నారు. ఇక సర్పంచ్‌లు అయితే ఎప్పుడో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు. నిధులు లేక అభివృద్ధి పనులు చేయలేక ఓటేసిన ప్రజలకు ముఖం చూపించలేక సతమతమవుతున్నారు. ప్రథమ పౌరులు. పదవీ కాలం ఎంత తొందరగా ముగిసిపోతుందా అని ఎదురు చూసే స్థితిలో ఉన్నారు. కనీసం వీధి దీపాల నిర్వహణకు కూడా ప్రభుత్వం వైపు చూడాల్సిన దీనస్థితి. నిధులు లేకపోవడంతో ఏమి చేయలేని స్థితిలో ఉండిపోతున్నాయి పంచాయతీ పాలకవర్గాలు. గ్రామాల్లో ప్రభుత్వ పరంగా కొంత అభివృద్ధి జరిగినా పల్లెల్లో పేదలకు పనులు కల్పించడం అనేది గగనంగా ఉంది. ఉపాధి హామీలో కుటుంబం మొత్తానికి వంద రోజుల పని కల్పన సంవత్సరమంతా పేదలను ఆదుకోలేకపోతోంది. మెట్ట ప్రాంత పల్లెల్లో వలసలను నివారించలేకపోతున్నారు. పల్లెల అభివృద్ధి సాధిస్తే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. ఒక వైపు గణాంకాలతో దేశం అభివృద్ధి చెందినట్లు కనిపిస్తున్నా ఇంకొక వైపు గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధిలో అంతరాలు, వైరుధ్యాలు దేశ ప్రతిష్టను మసకబారుస్తాయి. ఇది గుర్తెరిగి గ్రామ పంచాయతీలకు నిధులు తెచ్చి పల్లెలకు, ప్రజలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించుకునే విధంగా గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వాలు సహకరించాలని ప్రజలు, సామాజిక వేత్తలు కోరుతున్నారు.

## సంస్కృతిని ప్రతిబింబించిన సంక్రాంతి సంబరాలు

### 52,3వ డివిజన్లో ఉత్తేజభరితమైన సంక్రాంతి క్రీడలు

### పోటీలలో గెలుపొందిన వారికి మంత్రి సతీమణి రమాదేవి బహుమతులు అందచేత



**నెల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త – వైద్యం** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని 3,52వ డివిజన్లలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. స్థానికంగా నిర్వహించిన వివిధ సంప్రదాయ క్రీడా పోటీలు ,సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సంబరాలకు రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ సతీమణి రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు ,పిల్లల కోసం నిర్వహించిన ముగ్గలపోటీలు, లెమన్ స్పూన్, బాటిల్, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి రమాదేవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ తెలుగు వారి సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి సంబరాలు డివిజన్ ప్రజలందరిలో ఆనందాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, సిరిసంపదలు, ఆనందోత్సాహాలు తీసుకురావాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలు మీ కష్టాలను తొలగించి, సరికొత్త ఆశలకు నాంది పలకాలని, గొబ్బెమ్మల అలంకరణతో ప్రతి ఇల్లు కళకళలాడాలని ఆశీస్సులునట్లు చెప్పారు... కుటుంబ సభ్యులతో కలిసి ఈ మహోత్సవాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు... 52వ డివిజన్ రంగనాయకులపేటలోని కో క్లస్టర్ ఇంచార్జి సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో, అదే విధంగా 3వ డివిజన్ కిసాన్‌నగర్, గాండ్లనగర్ మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబ రాల క్రీడా పోటీలను మంత్రి నారాయణ సతీమణి పొంగురు రమాదేవి వారిని ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ అస్మా మైనుద్దీన్, కపిరా రేవతి ,జనరల్ సెక్రటరీ బాషా, పొంగురు సుబ్బారెడ్డి, రామారావు, బుష్ర..3వ డివిజన్ కార్య నిర్వహకులు సిరిగిరి సత్యనారాయణ, వరికుంట రాజా, నరసాపురం సునీల్ ,చిరువెళ్ల హరి కృష్ణ, నారు భరత్, బద్రి కార్తీక్, గాండ్ల నగర్ మిత్రమండలి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భోగి పండుగ

**ఉదయగిరి, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగలో భాగమైన తొలి రోజు బుధవారం భోగి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వలస వాసులతో ప్రతి గ్రామం కళకళలాడింది. పాతదాన్ని విడిచిపెట్టి నూతనత్వాన్ని స్వీకరించే విధానానికి ప్రత్యేకగా భోగి పండుగను భావిస్తారు. ఏంటి శుభ్రత కుటుంబ ఐక్యత ప్రకృతి పట్ల కృతజ్ఞత భావం ఈ పండుగలో ప్రధాన అంశాలుగా భోగి పండుగను భావించి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ఆనందోత్సాహాలతో భోగి పండుగ



**వింజమూరు, జనవరి 14, ప్రభాతవార్త :** దక్షిణ భారతదేశంలో హిందువులు జరుపుకునే అతి పెద్ద పండుగ అయినా సంక్రాంతి పండుగలో మొదటి రోజు భోగి పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గొబ్బిళ్ళు, గొబ్బిళ్ళు అంటూ భోగి మంటలు వేశారు. యువత కేరింతలు కొడుతూ వేకువజామునే లేచి భోగి మంటలను వారి నివాసాల ముందు పోటా పోటీగా వేశారు. మంట చుట్టూ తిరుగుతూ గొబ్బిల్లో గొబ్బిళ్ళు భోగి మంటల గొబ్బిళ్ళు అంటూ పాటలు పాడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉదయాన్నే తలంటూ స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి చిన్నారులకు భోగి పళ్ళు పోసి చిరకాలం చల్లగా వర్ధిల్లాలి అంటూ ఆశీర్వదించారు. భోగి పళ్ళ వలన చిన్నారులకు ఆరోగ్యం ఐశ్వర్యం ఆనందం లభిస్తుందని నమ్మకం భోగి మంటలు వేసేందుకు గత కొద్ది రోజులుగా పోగు చేసిన తాటాకులు, ఇంట్లోని పాత వస్తువులు పాత సమాన్లు అక్షింతలు చెరకు ముక్కలు మంటలో వేసి తమ జీవితంలో ఉన్న చెడులను తొలగించి జీవితంలో మంచిని ప్రసాదించమని ఆ భగవంతుడిని ప్రార్థించుకున్నారు. ఈ సందర్భంగా హరిదాసులు శ్రీహరి నామ సంకీర్తనతో ఊరంతా తిరుగుతూ నగదు బియ్యంను స్వీకరించారు. పలు రకాల బిక్షగాండ్లు గ్రామంలో తిరుగుతూ బిక్షను తీసుకొని వెళ్లారు. ఈ పండుగ కోలాహలం చిన్నారులకు మాత్రమే కాకుండా పెద్దలకు కూడా ఆనందోత్సాహలను కలిగించింది.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు



**వింజమూరు, జనవరి 14, ప్రభాతవార్త :** వింజమూరు మండల ప్రజానీకానికి, అదికారులకు, రైతన్నలకు తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ రైతన్నలకు ధాన్యరాశుల పండుగగా పాడి పంటలతో సమృద్ధిగా వెలసిల్లాలని వ్యవసాయ రంగం దినదిన అభివృద్ధి చెందుతూ రైతన్నలు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో తులతూగాలని మనసారా కోరుకున్నారు. కుటుంబ సభ్యులందరూ ఒక చోట చేరి పండుగను సంతోషదాయకంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రజల జీవితాలలో శాంతి సౌఖ్యములు వెలుగులు నింపే పండుగ నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నగరంలోని స్థానిక అయ్యపస్వామి దేవస్థానంలో ఘనంగా కర్పూర జ్యోతి మహోత్సవం



ఫోటోలు : నంద మాల్యాద్రి

### ఘనంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం



## వైభవంగా శ్రీపోలేరమ్మ ఉత్సవం



**అల్లూరు, జనవరి 14 ప్రభాతవార్త :** అల్లూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మ వారిని విశేష పూల అలంకరణ విద్యుత్ అలంకరణ అలంకరించి గంగ పెట్టెలు మంగళవాయిద్యాలు, వీర తాళ్ళు, బాణసంచా వేడుకలు, తప్పట్లు, తీన్మార్ బ్యాండ్‌లతో అమ్మవారు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. వేలసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్టేజ్ ప్రోగ్రామాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరించాలి



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గాంధీజీ పేరు మార్చి విబిజిరాంజి పేరు మార్చడాన్ని ఏపి ప్రభుత్వం మెడికల్ కాలేజీల పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ విధాన జీఓ కాపీలను బుధవారం పట్టణంలోని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియర్ కార్యాలయం వద్ద బోగిమంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి దమ్ము దర్గాబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన విబిజిరాంజి చట్టాన్ని రద్దు చేసి మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వామపక్షాల ప్రోద్బలంతో ఉపాధిహామీ చటాటన్ని రూపొందించారని దేశంలో నిరుపేద ప్రజలకు ఉపాధి హామీ వరమని తెలిపారు. గ్రామీణ పేదలు, కూలీలు, రైతుల జీవనాధారం ఉపాధిహామీ ద్వారా కోట్లాదిమంది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని అలాంటి చటాటన్ని బలహీనపరచడం అన్యాయమన్నారు. ఈ నూతన చట్టం నిరుపేదలకు శాపంగా మారిందన్నారు. పేదలకు విద్య దూరంచేస్తున్న ప్రభుత్వం పిపిపి విధానంతో విద్యార్థులు నష్టపోవడంతో పాటు సామాన్య ప్రజలకు వైద్యం ఉచితంగా అందించలేని పరిస్థితి వస్తుందని తెలిపారు. తక్షణమే ఈ జీఓలను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చేవూరు కొండయ్య, మల్లి అంకయ్య, టి.వెంకటేష్, జి.వెంకయ్య పి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## భోగభాగ్యాల భోగి..వాడ వాడలా భోగి మంటలు



**కోట,జనవరి 14 ప్రభాతవార్త :** కోట మండలంలో భోగి వేడుకలును ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి వీధిలో ప్రజలు ఉదయాన్నే బోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్బంగా కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పల్లెలు సంక్రాతి శోభతలో కళకళలాడు తున్నాయని అన్నారు.ఈ పండగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగి రెద్దులు,రంగువల్లులు, హరిదాసు కీర్తనలు,సంప్రదాయ పందేలు,కొత్త దుస్తులు,పిండి వటలేనని పేర్కొ న్నారు. శాంతి, సామరస్యం,ఉన్నచోట రోజూ పండుగే ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాని అన్నారు. మండల ప్రజలకు ఆయన సంక్రాతి శుభ కాంక్షలు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో బోగి మంటలును యువత పోటటా పోటీగా వేశారు.

## కావలి పురపాలక సంఘంలో సంక్రాంతి సంబరాలు



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** పురపాలక సంఘం కార్యాలయంలో కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పురపాలక సంఘం మెప్మా పరిధిలోని మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించి మెరుగైన ప్రతిభ కనపరచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. కార్యాలయ ప్రాంగణంలో బోగిమంటలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సంక్రాంతి పర్వదినాన్ని ఆయురారోగ్యాలతో అష్టఐశ్వార్యాలతో సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జరుపుకోవాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాతికి 2026 శ్రీభారత్ ట్రస్ట్ డైరీ ఆవిష్కరణ



**కోట,జనవరి 14 ప్రభాతవార్త :** శ్రీభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కోటలో శ్రీభారత్‌ట్రస్ట్ డైరీని ట్రస్ట్ చైర్మెన్ కుమారికోటేశ్వరరావు ఆవిష్కరించారు. శ్రీభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా వికాస్ కేంద్రాలు ద్వారా అందించే ఉచిత విద్య లక్ష్య సాధనకు ట్రస్ట్ ఉపాధ్యాయులతో పాటు పాఠశాల పిల్లల తల్లితండ్రులు, గ్రామాలల్లో సేవా భావంతో పని చేసే ప్రతి ఒక్కరు గ్రామ ప్రజల సహకారం పొందాలని కోటశ్వరరావు కోరారు.వచ్చే మూడు నెలల ప్రణాళికలను ప్రకటించి వాటి అమలుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి ఎస్సీ,ఎస్టీ, బిసీ గురుకులాల పాఠశాలల్లో నిర్వహించే అర్హత పరీక్షలకు నాలుగోవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ట్రస్ట్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కె.రజిత,టి.ఇలైక్య,బి.అములు,కె.శ్రీనివాసులు,బి.రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపట్నం దేవస్థానంలో సంక్రాంతి సంబరాలు



**ముత్తుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** కృష్ణాపట్నం పంచాయితీలో వెలసి వున్న సిద్దేశ్వర, వేణుగోపాలస్వామి దేవస్థానాలలో ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఈఓ గిరికృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 16వ తేది వరకు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. బుధవారం దేవాలయం ప్రాంగణంలో ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయ శాఖ వారి ఉత్తర్వులు మేరకు సంస్కృతి, సాంప్రదాయం తెలియజేయుటకు దేవాలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు, జడలు అల్లడం, విద్యార్థినీ విద్యార్థులతో ఆటలపోటీలతో పాటు కబడ్డి నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 3 వేలు, రెండవ బహుమతి 2 వేలు, మూడవ బహుమతి 1000 రూపాయిలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో, పట్టణంలో, ఆగమమ పాఠశాలు, వేద పాఠశాలలు నందు చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారికి కాటన్ లేదా ఖాది వస్త్రాలు, రూ.1000లు నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కనుమ పండుగ రోజు గ్రామంలో గోవులకు, గంగిరెద్దులకు అలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ముగ్గుల పోటీలో గ్రామస్తులు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ ప్రజనీకానికి కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం ఈ పండుగను సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మకర సంక్రాంతి పర్వదినం సందర్బంగా నియోజకవర్గంలోని ప్రజలతో పాటు తెలుగు వారందనూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండగ ఒక ప్రతీక అన్నారు.బోగిమంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దెల ఆటలు, గాలిపటాల సందళ్ళు, పైరుపచ్చని కళకళలు గ్రామాల్లో ఎనలేని సంక్రాంతి శోభను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీసిద్ధి విఘ్నేశ్వరస్వామి సన్నిధిలో బోగి మంటలు



**బుచ్చి జనవరి 14 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ సిద్ది విఘ్నేశ్వరస్వామి వారి సన్నిధిలో బుధవారం తెల్లవారు జామున ఆలయ కమీటి చైర్మన్ గాదంశెట్టి చెంగరాలరావు నేతృత్వంలో కోలహలంగా బోగి మంటలు వేశారు.కమీటి సభ్యులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని బోగి మంటలు వేశారు. ఒకరికి ఒకరు బోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## గిరిజనులకు దుప్పట్లు, బట్టలు పంపిణీ



**చిల్లకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రతిరోజు పిల్లలను బడికి పంపించాలని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు. చిల్లకూరు మండలం నాంచారంపేట గ్రామంలో ఉన్న గిరిజనులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకగా దుప్పట్లు, బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద పిల్లలకు విద్యను అందించే విషయంలో మా ట్రస్ట్ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామానాయుడు, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు విడుదల పై హర్షం

**కోట,జనవరి 14 ప్రభాతవార్త :** ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయడం హర్షణీయమని కోట మండలం యుటిఎఫ్ అధ్యక్షులు,మువ్వల మనోహర్ పేర్కొన్నారు. ఆయన బుధవారం కోటలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏ కోసం రూ1,100 కోట్లను, ప్రభుత్వం విడదల చేయడం అభినందనీయమన్నారు.డీఏ బకాయిలు విడుదల చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.25 లక్షల మంది సీపీఎస్,ఉద్యోగులకు,2.70 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులు, పెన్షనర్లల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరిగిందన్నారు.ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ప్రకటించేలా చర్యలు తీసుకొవాలని ఆయన కోరారు.ఇటివల యూటిఎఫ్ ఆధ్వర్యంలో గూంటూరులో భారీ బహిరంగ సభను నిర్వహించి ఉద్యోగుల ఆర్ధిక బకాయిలను విడుదల చేయాలని కోరాడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేసిందని మనోహర్ చెప్పారు.

## గంజాయి డ్రగ్స్‌ను అంతం చేయాలి



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** పట్టణం సిపిఎం రాష్ట్ర పలుపు మేరకు గంజాయి, డ్రగ్స్‌ను అంతం చేయాలని బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో వెంగళరావు నగర్, బుడం గుంట శాఖల గంజాయి డ్రగ్స్‌కు సంబంధించిన పత్రాలను బోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పుసులేటి పెంచలయ్య మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రావాల వల్ల యువత పెడదారి చెడు అలవాట్లకు గురై యువత మత్తులో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మాదక ద్రవ్యాలను అంతం చేయాలని యువత లోనుకాకుండా ఉండాలని ఈ గంజాయిని అంతం చేసేవరకు యువత, ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బి.క్రిష్ణయ్య, నాయకులు సిహెచ్ లక్ష్మయ్య, డివైఎఫ్ఐ నాయకులు కె.చెన్నయ్య, మహిళా నాయకులు సిహెచ్ సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## బోగిమంటల్లో జిరాంజీ చట్టం ప్రతులు దగ్దం



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన జిరాంజీ చట్టం ప్రతులను బుధవారం కావలి ఏరియాలో బోగిమంటల్లో వేసి తగలపెట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి రాధాక్రిష్ణయ్యలు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడతూ సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మున్నంగి దిన్నె, ఆర్‌సిపాలెం, గౌరవరం, కొండాపురం మండలం భీమవరంపాడు, జలదంకి మండలం, జమ్ములపాలెం, జలదంకి బ్రాహ్మనకరాక, బోగలు మండలం, బోగోలు పాత బిట్రగుంట తదితర గ్రామాల్లో 19కేంద్రాల్లో ఉపాధికి వ్యతిరేకమైన జిరాంజీ చట్టానికి సంబంధించిన ప్రతులను భోగిమంటల్లో వేయడం జరిగిందన్నారు. పాటచట్టం కాన్న ఈ కొత్తచటటం పూర్తిగా ఉపాధికి వ్యతిరేకమైందన్నారు. 200రోజులు సంగతి కూడా చెప్పకపోవడం దారుణమైనటువంటి విషయం అని తెలిపారు.

## ఘనంగా శ్రీకనుగోలమ్మ తల్లి సంక్రాంతి ఉత్సవాలు



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** కావలి గ్రామ దేవత అమ్మలగన్న అమ్మ శ్రీకలుగోళ్లమ్మ తల్లి సంక్రాంతి ఉత్సవాలు కన్నుల పండుగగా ఆందరినీ ఆకట్టుకునే విధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో పండగ మూడు రోజులు జరుగుతున్నవి. ఈ ఉత్సవాలను పురష్కరించుకొని స్థానిక శ్రీ వెంకటేశ్వర థియోటర్ వద్ద స్నేహయూత్ ఆధ్వర్యంల శ్రీసాయిమహల్ థియోటర్ వద్ద ఫ్రెండ్లీ యూత్‌ల ఆధ్వర్యంలో ఈ మూడు రోజులు పాటు భారీ విద్యుత్ దీపాల కటౌట్లతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు గొప్పసీని పాట కచేరీలత, భారీ సీనీ సెట్టింగ్‌తో ఆ ప్రాంతమంతా అందరినీ ఆకట్టుకునే విధంగా అత్యంత వైభవంగా తీర్దిదిద్దడం జరిగింది. ఈ కార్యక్రమాలు తిలకించేందుకు భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా పోలీసులు ప్రజలకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా గట్టి పోలీస్ బందోబస్తులు ఏర్పాటు చేయడం జరిగింది.

## సరదాల...సంబరాల..పండగ సంక్రాంతి





**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** తెలుగు...వెలుగులను విరమ్మే... సంతోషాలు.సరదాలు.సంబరాలు పండగ సంక్రాంతి రానే వచ్చింది. ఈ సంబరాలు ప్రజల ఆనందోత్సవాలతో జరుపుకో బోతున్నారు. ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దెల ఆటలు, బుడబుక్కల భవిష్యవాణి, బావామరదళ్ళ ఆటలు, కొత్త అళ్ళుళ్ళ రాక, పిండి వంటలు ఘుమఘుమలు, చిన్నారుల గాలిపటాల సందడి సంక్రాంతి, ఇంటిలోకి కొత్త పంటలు, ధాన్యపు రాసులు, చెరుకులు, పిల్లలకు బోటికలు, వంటి వాటితో పండుగను మూడు రోజులు పాటు ఘనంగా, ఉత్సాహంగా, ఆనందోత్సవాలతో నిర్వహించుకుంటున్నారు. ఈ సంక్రాంతి పండుగను ప్రజలు మూడురోజులు పాటు వేడుకగా జరుపుకొంటారు. బోగితో పాటు కనుమ, సంక్రాంతి పండగ నిర్వహించుకొంటున్నారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సుదూర ప్రాంతాల్లోని నగర, పట్టణ, జిల్లా వాసులు స్వస్థలాకు చేరుకొన్నారు. దీంతో బస్సులు, రైళ్ళు కిటకిటలాడుతున్నాయి. పల్లెలకు కొత్త కళ సంతరించుకున్నాయి. పెద్ద పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. పిండి వంటలు తయారీ మొదలయ్యాయి. బోగి, సంక్రాంతి, కనుమలను సంప్రదాయ బద్దంగా జరుపుకుంటున్నారు.

**మూడురోజులు పండుగ :-**

ఈ సంక్రాంతి ప్రధానంగా మూడు రోజుల పండుగ మొదటిరోజ బోగి. బోగి మంటలకు కారు బోగిపళ్ళకు విశేష ప్రాధాన్యత ఉంది. బోగి..పిల్లల పండుగ. పిల్లలకు బోగివళ్లు వేసి ఘనంగా జరుపుకొన్నారు. రేగిపళ్ళనే బోగిపళ్ళు అంటారు.

**సంక్రాంతి ముగ్గులు :-**

నెల ప్రారంభమైతే చాలు వీధులన్నీ ముగ్గులతో దర్శనమిస్తాయి. సంక్రాంతిని పురస్కరించుకొని వేసే ముగ్గులు, సూర్యరథం, ఆదిత్యుడి గమనాన్ని చాటి చెపుతుంది. మండలంలో పలు చోట్ల సంక్రాంతి ముగు ంగలు పోటీలు నిర్వహిస్తున్నారు.

**డూడూ బసవన్న :-**

ఎక్కడ చూసినా సంక్రాంతి పండుగకు హరిదాసులు, బోగిమంటలు, డూడూ బసవన్నలు, గంగిరెద్దెల ఆటను చూసి పిల్లల నుంచి పెద్దలు, ముసలి వారు సైతం అబ్బురపడి కాసులు కురిపించాల్సిందే. సంక్రాంతి సమయంలో ఇంటిముందు గంగిరెద్దె ఆడితే శుభం కలుగుతుందని నమ్మకం. నూతనంగా వివాహమైన దంపతులు వివాహ వస్త్రాలు, బాసికాలు గంగిరెద్దులకు ఇస్తుంటారు.

**సరదాల...సంబరాల పండగ :-**

సరదాల సంబరాల పండగ సంక్రాంతి, తెలుగువారి పండుగల్లో విశిష్టమైనది సంక్రాంతి. కొత్త ఆశలు ఎన్నో చిగురించే వేళ ఇది. కొత్త సంవత్సరంలోకి అడుగిన వెంటనే వచ్చే తొలి పర్వదినం సంక్రాంతి. జీవితానికి ఒక కొత్త కాంతిని ప్రసాదించే పండగ ఇది. సంక్రాంతి అంటే కొత్త ధాన్యాలు, రంగవల్లులు, భోగిమంటలు, కళ్ళముందు కదలాడుతాయి. అందరికి ఇది పెద్ద పండుగే, అబ్బాయిలకు బోగి మంటల పండగ, కొత్త అల్లుళ్లకు కానుకలోచ్చే పండుగ, ఏ ఇంటికెళ్లినా హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ళు, పగటివేసగాళ్ళతో ఊరంతా పండుగ సందడే..ఈ సరదాల సంబరాల సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఈ సంక్రాంతిని సాంప్రదాయక రీతులను అనుసరించి ఘనంగా జరుపుకోవాలి.

## ఘనంగా శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో సంక్రాంతి వేడుకలు



**చిల్లకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** తమ్మినపట్నంలో కొలువై ఉన్నశ్రీ కోదండ రామస్వామి దేవాలయం వద్ద సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు, భోగిపళ్ళు, హరిదాసులు, గొబ్బి పాటలు, జడలు అల్లడం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్దులకు ఆటల పోటీలు నిర్వహించారు. దేవతల వేషధారణ పోటీలు ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. ఆగమమ, వేద పాఠశాలల్లో చదువుకున్న విద్యార్దులను గుర్తించి వారికి ఖాదీ వస్త్రాలు, వేయి రూపాయల నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ సతీష్ యాదవ్ తదితరులు మాట్లాడారు. ఈ సంబరాల్లో ఆలయ ఈవో గిరిక్రిష్ణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వీరాంజనేయస్వామి ఉత్సవాలు



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ వీరాంజేయస్వామి దేవసానంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించేఉత్సవాలు బుధవారం నిర్వహించారు. ఆలయంలో ప్రధాన అర్చకులు నాగరాజా చార్యులు ఆధ్వ ర్యంలో స్వామి వారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు.ఉభయకర్తలుగా పునుగుంటశేషురెడ్డి దంపతులు వ్యవహరించారు.రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంధ్రస్వామి, భక్తులు ఉన్నారు.

## పేదలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేసిన ఆది కేశవరెడ్డి



**తోటపల్లి గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త :** మండలంలోని మాచర్లవారిపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎన్.డి.ఆర్ సంస్థల అధినేత నాయుడు ఆది కేశవరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలం నేపథ్యంలో గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన సుమారు 1500 మందికి దుప్పట్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే గ్రామంలోని సుమారుగా 160 మందికి పైగా పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి వారి చదువుకు తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా ఆది కేశవరెడ్డి గృహానికి చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. సంక్రాంతిని సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆది కేశవరెడ్డి కుమారుడు అమృతేశ్వర్ రెడ్డి, ముంగమూరు యశ్వంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్తులందరికీ పండుగ ఆనందాన్ని పంచిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**ఆత్మకూరు , జనవరి14,ప్రభాతవార్త:** తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగను నియో జకవర్గ ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. ఆయన నియో జకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ మనగ్రామీణ ప్రాంతాల్లో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగను నిర్వహించుకుంటారని, బంధు మిత్రులతో కలసి ఆనందంగా పండుగను జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజలందరికీ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందిం చాలని కోరారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం





**వింజమూరు, జనవరి 14, ప్రభాతవార్త :** రక్తదానం అనేది మనం ఇచ్చే రక్తంతో ముగ్గురికి ప్రాణాన్ని పోస్తుందని కాబట్టి రక్తదాతలు మరొకరికి ప్రాణదానం చేసిన సమానమని నిస్వార్థంగా చేసే దానం రక్తదానం అని వింజమూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖ చైర్మన్ మద్దూరు గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భోగి పండుగ పర్వదినాన్ని పురష్కరించుకుని స్థానిక వివేకానంద కళాశాల ఆవరణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వీరదిమ్మ మనోహర్‌రెడ్డి బుర్ర వంశిరెడ్డిల జ్ఞాపకార్థం వారి మిత్రబృందం వంగాల కిషోర్‌రెడ్డి భయపరెడ్డి రామసుబ్బారెడ్డి బయ్యపురెడ్డి వెంకురెడ్డిల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసే సందర్భంలో ఎలాంటి అపోహాలు ఉండకూడదని తెలిపారు. కానీ రక్తదానం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు వహించాలని తెలిపారు. మనం ఇచ్చే రక్తం ముగ్గురికి ప్రాణదానం చేస్తుందని తెలిపారు. భగవంతుడు మనిషిని సృష్టిస్తే ఈ మనిషి మరొక మనిషికి ప్రాణం పోస్తున్నాడని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒక సారి రక్తాన్ని దానం ఇచ్చినట్లయితే శరీరంలో నూతన రక్తం ఏర్పడుతుందని తద్వారా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మా కుమారుడు కోడలు కూడా రక్తాన్ని దానం చేశారని తెలిపారు. రక్తాన్ని దానం ఇచ్చేందుకు ఎలాంటి సందేహం వలద న్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారు రక్తం చాలని గర్భవతులు రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్రంగా రక్తాన్ని కోల్పోయిన బాధితులకు రక్తం ఎంతో అవసరం అవుతుందని ఆయన తెలిపారు. అధునాతన సాంకేతిక వైద్య పరిశోధనలు వచ్చినప్పటికి రక్తాన్ని ప్రత్యామ్నాయం కనిపెట్టలేక పోతున్నారన్నారు. కావున మనం నిస్వార్థంగా ఇచ్చే రక్తదానం ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చని ఈ విషయాన్ని అవగాహన చేసుకుని రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వింజమూరు శాఖ వైస్ చైర్మన్ కేవీ రత్నం, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, కూనల వెంకటేశ్వర్లు, మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, ఉప్పిరెట్ల వెంకటేశ్వర్లు, రక్తదాతలు శివకోటా రెడ్డి, ఎం. శ్రీనివాసరెడ్డి, నోటి మాల్యాద్రిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు



**వింజమూరు, జనవరి 14, ప్రభాతవార్త :** వింజమూరు మండల ప్రజానీకానికి, అదికారులకు, రైతన్నలకు తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ రైతన్నలకు ధాన్యరాశుల పండుగగా పాడి పంటలతో సమృద్దిగా వెలసిల్లాలని వ్యవసాయ రంగం దినదిన అభివృద్ధి చెందుతూ రైతన్నలు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో తులతూగాలని మనసారా కోరుకున్నారు. కుటుంబ సభ్యుల ందరూ ఒక చోట చేరి పండుగను సంతోషదాయకంగా నిర్వహిం చుకోవాలన్నారు. ప్రజల జీవితాలలో శాంతి సౌఖ్యములు వెలుగులు నింపే పండుగ నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## లైఫ్‌లైన్ పౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.



**కలిగిరి, జనవరి14, ప్రభాతవార్త;** కొండాపురం మండలం సాయిపేటలో బుదవారం రక్తదాన శిబిరం నిర్వ హించారు. లైఫ్‌లైన్ పౌండేషన్ ఆధ్వర్యంలోజరిగిన ఈకార్యక్రమం సంక్రాంతి ని పురస్కరించుకొని లైఫ్‌లైన్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కొండాపురం మండల కన్వీనర్ తాటికొండ నవీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా నవీన్ మాట్లాడు తూ మాతండ్రి స్పూర్తితో సాయిపేట గ్రామంలో గత 10 సంవత్సరాలుగా ఈరక్తదాన శిబారాలను నిర్వహి స్తున్నామని. ఈకార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికీ దన్యవాదాలు తెలుపున్నా నన్నారు.ఈశిబిరంలో పాల్గొన్న సాయిపేట, నేకూనాంపేట తదితర గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపు న్నామన్నారు.ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు వల్లూరి వెంకటేశ్వర్లు,గొర్రెపాటి ఆదెయ్య,మేడం పుల్లారెడ్డి,సాగునీటి సంఘఅధ్యక్షులుతాటికొండ ప్రవీణ్, గంట శ్రీను, అరుణ,అనుసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగా గోదాదేవి కళ్యాణం





**కోవూరు జనవరి 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో పుష్యమాస శుద్ద పౌర్ణమి బుధవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో శ్రీ గోదాదేవి కళ్యాణ కార్యక్రమాన్ని రుత్వికులు శ్రీకాంత్‌సా ్వమి, నాగారాజ స్వామి ఆధ్వర్యంలో సంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రుత్వికులు గోదాదేవి కళ్యాణ విశిష్టను నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని కనులారా గాంచినా.చెవులారా విన్నా ఇహలోక్త ముక్తి ప్రాప్తి కలుగుతుందని రుత్వికులు వివరించారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్మాణ ధర్మకర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ మాడిశెట్టి వెంకట్రావు, జయంతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి గ్రామోత్సవం



బుచ్చి జనవరి 14 ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలో వేంచేసియున్న శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్దానం నందు బోగి పండుగ సందర్భంగా బుధవారం స్వామి అమ్మవార్ల గ్రామోత్స వం కన్నుల పండుగగా జరిగింది. గ్రామోత్స వంలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని కొబ్బరి కాయాలు, పండ్లు నివేదించారు. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్య భూమి శ్రీనివాసులురెడ్డి, కమీటి సభ్యులు నిర్వహించారు.










## అక్రమంగా గ్రావిల్ తరలించారు..అన్నది అవాస్తవం





**బుచ్చి జనవరి 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని కొట్టాలు గ్రామంలో అనుమతులు లేకుండా గ్రావిల్ తవ్వకాలు సాగిస్తున్నారని కొన్ని పత్రికలలో వచ్చిన కధనాలు వాస్తవం కాదని పిటి జగన్నాధం స్పష్టం చేశారు. బుధవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు కొడవలూరు మండలంలో పెట్రోల్ బంకు తమకు శాంక్షన్ అయిందని దానికి ఎక్కడ మట్టి దొరకకపోతే కొట్టాలు గ్రామంలో మా సొంత పొలంలో 40 ట్రిప్పులు గ్రావిల్ తరలించడం జరిగిందని చెప్పారు.మా పొలం లో గ్రావిల్ తరలింపుకోసం స్దానిక తహసిల్దారు వద్ద ధరఖాస్తు చేసుకోగా మైనింగ్ అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. మైనింగ్ వాళ్ళ వద్దకు వెళితే ఏఎంఆర్ వారు జిల్లా వ్యాప్తంగా దీనిపైన అనుమతులు తీసుకొని వున్నారు.వారివద్ద నుండి అనుమతులు తీసుకోవాలని సూచించగా వారి వద్ద అనుమతులు తీసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు.అయితే ఒక పత్రికలో తెలుగు తమ్ముళ్ళు , గ్రావిల్ మాఫీయా అని కధనాలు వ్రాశారని ఇలా వ్రాయడం చాలా బాదకరమని అన్నారు. నేను ఏపార్టీకి చెందిన వాడను కాదు. నేను ఏడుకొండల వెంకటేశ్వర్లు స్వామి భక్తుడని అని ఆయన స్పష్టం చేశారు. గ్రావిల్ తవ్వకాలపై స్దానిక శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఎటువంటి సంబంధంలేదని అన్నారు. తనపైన అన్యాయంగా నిందలు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసత్య కధనాలు వ్రాసిన వారిపైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వేమిరెడ్డి దంపతులచే ఉత్సాహంగా భోగిమంటలు

**కోవూరు, జనవరి 14 ప్రభాతవార్త :** మండలం లేగుంటపాడు గ్రామంలోని వీపీఆర్ అతిథి గృహంలో బుధవారం తెల్లవారు జామున పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల ఆధ్వర్యంలో కుటుంబంతో కలిసి ఆనందోత్సాహాల నడుమ భోగి మంటలు వేసుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు.









## బోగి మంటలు వేసిన పుట్టా దంపతులు



**బుచ్చి జనవరి 14 ప్రభాతవార్త** జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,పుట్టాలక్ష్మీకాంతమ్మ దంపతులు బోగి మంటలు వేసి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలుతెలిపారు.ఈసం దర్భంగా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆయన కాంక్షించారు. ఈ సంవత్స రం పంటలు బాగా పండి,ధన్యానికి మంచిధర రావాలని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనిఅన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బీదారవిచంద్రకు, టిడిపి,బిజెపి,జనసేన నాయకులకు ఆయన ప్రత్యేకంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కోడి పందేల స్ధావరంపై పోలీసులు దాడులు



**కోట,జనవరి 14 ప్రభాతవార్త** మండలం ఊనుగుంటపాళెం సమీపంలో బుధవారం కోడి పందేల నిర్వాహకులపై ఎస్.ఐ పవన్ కుమార్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఆమేరకు ఐదు కోళ్లను, ఐదు మందిజూదరులను, ఒకబైక్‌ను,రూ 1800 నగదును వారి నుంచి స్వాదీనం చేసుకున్నారు. పోలీసులు దాడులతో ఒక్క సారిగా అక్కడ ఉన్న పందేం రాయుళ్లు చల్లచెదురగా పరుగులు తీశారు. కాగ జిల్లా ఎస్‌పి ఆదేశాలతోనే ఈ దాడులు జరిగినట్లు తెలుస్తుంది.

## సాంప్రదాయంగా బోగిమంటలు వేసిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తన నివాసం వద్ద బోగిపండుగను ఘనంగా జరుపుకొన్నారు. కుటుంబసభ్యులతో కలసి బోగిమంటలు వేసి పండగ సందడిని తీసుకురావడం జరిగింది. ఈ పండుగను కావలి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో కుటుంబసభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికి బోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ ప్రతి ఇంట సుఖసంతోషాలను నింపాలని కోరారు.ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోదాదేవికి ప్రత్యేక పూజలు



**గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త** పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం ముగింపు సందర్భంగా గోదాదేవి కీ ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేసి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణ చేస్తూ కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.దేవస్థానంచైర్మన్ కంటి రామ్మోహన్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సెయింట్స్ ప్రీమియర్ క్రికెట్‌లీగ్ పోటీలను ప్రారంబించిన జనసేన నేత గునుకుల



**నెల్లూరు,జనవరి14 ప్రభాతవార్త- విద్య** నగరంలోని స్థానిక సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మైదానంలో బుధవారం సెయింట్ ప్రీయిర్ లీగ్ క్రికెట్ పోటీలను ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంబోత్స వ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ముఖ్యఅతిధిగా పాల్గొని టాస్‌వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాలుగురోజుల పాటూ నగరం నుండి నాలుగు జట్లుగా తలపడుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న వివేక్, సునీల్, సుబాష్, హేమంత్, ఆజాద్, బన్నీలకు శుభాకాంక్షలు తెలిపారు. యువ క్రీడకారులకు వేదికను కల్పించి పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. యువత చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. క్రీడల వైపు యువత ప్రాదాన్యతను చూపించాలని కోరారు. క్రీడలతో నాయకత్వ లక్షనాలు, క్రీడా స్ఫూర్తి పెరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమని, ఒడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. యువతకు అండగా తమ పార్టీ ఉంటుందని గుర్తుచేశారు.అనంతరం పోటీల్లో పాల్గొన్న జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంగమేశ్వరుని చప్పర ఉత్సవం



సంగం జనవరి 14 ప్రభాతవార్త సంగంలో బోగి పండుగ సందర్భంగా వైభవంగా సంగమేశ్వరుని చప్పర ఉత్స వం నిర్వహించారు. గ్రామ ప్రజలు గ్రామోత్స వంలో సంగమేశ్వరుడ్ని దర్శించుకొని తరించారు. భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

## ఘనంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డులో ఉన్న అరవింద రైసుమిల్లు ప్రాంతంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా బుధవారం రాష్ట్రస్థాయిలో ఎడ్ల ప్రదర్శన పోటీలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ పోటీలను మైథిలి థియేటర్ అధినేత వేమారెడ్డి వినీత్‌రెడ్డి పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రాదాయలకు రైతు సమన్వయ కమిటీ పెద్ద పీట వేసిందన్నారు. గత మూడు దశాబ్దాలకు పైగా కోవూరు రైతు సమన్వయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈ ఎడ్ల పోటీలు నిర్వహించడం ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ప్రకాశం, చీరాల, బాపట్ల జిల్లా తదితర ప్రాంతాల నుంచి కూడా రైతులు ఉత్సాహంగా రావడం జరుగుతుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ పోటీలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న రైతు సమన్వయ సంఘాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సైలు,ముత్యాలరావు, కోటిరెడ్డి, నరేష్, ఖదిర్‌బాషా, ఏఎస్పై సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుళ్లు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పడుగుపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, వైస్ఎంపీపీ నరసింహులరెడ్డి, వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డిలు రైతు సమన్వయ కమిటీ సంఘం సభ్యులు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి , సుబ్బయ్య, శ్రావణ్‌రెడ్డి, వై. రమణారెడ్డి, వై. మదన్‌రెడ్డి, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ పోటీకి న్యాయ నిర్ణేతగా ప్రవీణ్ వ్యవహరించారు.

## 2026 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్స్ ఆవిష్కరణ



**నెల్లూరు,జనవరి14 ప్రభాతవార్త- విద్య** రాష్ట్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీ సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్స్‌ను సంక్రాతి పండుగను పురస్కరించుకుని బుధవారం వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కే.పద్మా వతి దంపతుల చేతులమీదుగా ఆవిష్క రించారు. నగరంలోని స్థానిక పొదలకూ రు రోడ్డులోని వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి గృహంలో ఈ ఆవిష్కకర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అనంతరం డాక్టర్ పద్మావతి, డాక్టర్‌విజయ్‌కుమార్ దంపతులను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ, జనరల్ సెక్రటరీ చేజర్ల సుధాకరరావులు మాట్లాడుతు ఈ క్యాలెండర్ ఏర్పాటుకి, తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతిలు చేసిన సేవలు మరువలేనివన్నారు. అలాగే రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో అవినీతికి ఆస్కారం లేకుండా తమకు రావాల్సి న పదోన్నతులు, బదిలీలు, అరియర్స్, శాఖపరమైన మార్పులు వంటిని పాదర్శకంగా చేపట్టారని కొనియాడారు. ఉద్యోగులకు సంబందించిన ఫైల్స్‌ను ఎక్కడా ఆలస్యం లేకుండా డైరెక్టర్ వేగవంతంగా పరిష్కరించటం జరిగిందన్నారు. ఉద్యోగులను గౌరవించే ప్రభుత్వం , ఉన్నతాధికారులు ఉన్నంత కాలం తమ లాంటి అధికారులు సంతోషంగా ఉంటారని తెలిపారు. అలాగే గత 20 సంవత్స రాలుగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులుగా పదోన్నతులు లేక పదవీ వరమణ పొందే దశంలో ఉన్నారని, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ్ , సూపర్‌వైజర్లు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసోసియేషన్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్, రాష్ట్ర కోశాధికారి హరిప్రసాద్, నాయకులు మేరి,సుభాషిణి, వెంకట్ , రమేష్ కుమార్, అశోక్, విజయల క్ష్మీ, అరుణ, సేవా టీం నిర్వాహకులు అరవ పరిమళ, మంజరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత అభయాంజనేయ స్వామి బాపట్ల ఎడ్ల జట్టు



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలలో బాపట్ల జిల్లా అభయాంజనేయ స్వామి ఎడ్ల జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రథమ స్థానం పొందిన ఈ జట్టుకు రూ.40,000 లతో పాటు వెండి కప్పును కూడా అందజేశారు. ద్వితీయ బహుమతిని సాధించిన చాముండేశ్వరి సీఫుడ్స్ గంగపట్నం ఎడ్ల జట్టుకు రూ25,000లతో పాటు వెండి కప్పును అందజేశారు. తృతీయ బహుమతి 20,000సాధించిన నలబోతు సాయిహర్ష బాపట్ల జిల్లా ఎడ్ల జట్టు, నాల్గవ బహుమతి 15,000 పొందిన అత్తిరాజు లాస్య యల్లాయపాలెం ఎడ్ల జట్టు, ఐదో బహుమతి 10,000లను తలారి శ్రీలక్ష్మి గంగవరం ఎడ్ల జట్టు పొందారు. ఈ కార్యక్రమంలో ఊహించని రీతిలో ప్రేక్షకులు హాజరుకావటంతో నిర్వాహకులు ఆనందంతో పొంగిపోయారు.

## మైపాడు గేట్ వద్ద తెప్పోత్సవ ఏర్పాట్లపై మంత్రి నారాయణ సమీక్ష

తొక్కిసలాటకు తావు లేకుండా పకడ్బందీ చర్యలకు ఆదేశం లక్షకు పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఘాట్ వద్ద భద్రత, సౌకర్యాలపై మంత్రి దృష్టి. భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు



**నెల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి వార్షిక తెప్పోత్స వ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ పొంగురు నారాయణ గారు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెన్నానది వద్ద ఉన్న ఘాట్‌ను, భక్తుల రాకపోకలకు ఉద్దేశించిన మార్గాలను అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు.. ప్రతి ఏటా మైపాడు గేట్ సెంటర్లో తెప్పోత్స వం అత్యంత వైభవంగా జరుగుతుందని, ఈ ఏడాది సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు...భక్తుల రద్దీ దృష్ట్యా ఎక్కడా తొక్కిసలాట జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరంగా ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు....2014లో తాను మంత్రిగా ఉన్న కాలంలోనే భక్తుల సౌకర్యార్థం ఇక్కడ ఘాట్ ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ, పెన్నా నదిలో స్వామి అమ్మవార్ల జలవిహారాన్ని భక్తులు ప్రశాంతంగా వీక్షి ంచేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు....ఉత్స వ సమయంలో మైపాడు గేట్ సెంటర్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు... భక్తులందరూ స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నారాయణ గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్డీవో అనూష, డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి..వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు

కనివిని ఎరుగని రీతిలో ఎడ్ల పోటీలు



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరురోడ్డు ప్రాంతంలో అరవింద రైసుమిల్లు సమీపంలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొత్తం 43 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల ుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ



ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆద్యాంతం ప్రతి ఒక్కర్ని కను విందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏజట్టు అయితే తక్కువ సమ యంలో వస్తుందో దీనికి ప్రథమ బహు మతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. గత 37 సంవత్స రాలుగా ఈ ప్రాంతంలో ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నారు.. ప్రతి సంవత్సరం బోగి పండుగ సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. మొత్తం మీద ఈ ఎడ్ల పందేనికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరు కావడంతో నిర్వాహకుల్లో ఎక్కడ లేని ఆనందం వెల్లివిరిసింది. బహుమతులు సాధించేందుకు ఎడ్ల జట్లు నువ్వా నేనా అంటూ పోటీ పడడం విశేషం.

## క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలి బెస్ట్ జాకీగా గోపిరెడ్డి



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా కోవూరుకు చెందిన రైతు సమన్వయ కమిటీ గత 37 సంవత్స రాలుగా నిర్వ హిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల ప్రదర్శన ప్రశాంతంగా నిర్వాహకులు నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త , ఏసీసీ కన్వెన్షన్ అధినేత అనపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా నలుమూలల నుంచి ఈ ప్రదర్శన తిలకించేందుకు ఊహించని స్థాయిలో ప్రేక్షకులు హాజరయ్యారయ్యారు. ఈ పోటీలో పాల్గొనే ఎడ్ల జట్లు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గెలుపొందిన ఎడ్ల జట్టును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. బెస్ట్ జాకీగా ఎంపికైన గోపికృష్ణను ఆయన వెండికప్పుతో శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ సంఘం సభ్యులు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి , సుబ్బయ్య, శ్రావణ్‌రెడ్డి, ఎం. సుధాకర్, వై. రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వై. మదన్‌రెడ్డి, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.